జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 5 మార్చి 2025 www.prajajyothinews.com పేజీలు :10



## ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ మార్చి 04(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఈ నెల 05 వ తేది నుండి 25 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండ జిల్లాలో 57 పరీక్షా కేంద్రాలలో 28722 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని అన్నారు. పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

## సాగునీటికి మూసీ నీళ్లు వద్దే వద్దు...

# కృష్ణా నీళ్లే ముద్దు



- స్పష్టం చేసిన బిఆర్ఎస్, సిపిఐ నేతలు
- మూసి నీళ్ల మళ్లింపు కోసం సర్వేల్ లో జలసాధన పేరుతో సమావేశం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దన్న నీటిని కాంగ్రెస్ తెస్తుందా..?
- మూసి రసాయన నీళ్లుతో ప్రజలు చావాలా.. అంటూ నిలదీసిన బిఆర్ఎస్ నేతలు
- మూసి నీళ్లే ముద్దు అంటున్న కాంగ్రెస్ సిపిఎం నేతలు

సంస్థాన్ నారాయణపురం, మార్చి 04, (ప్రజాజ్యోతి) : కంపెనీల రసాయనాలతో పారుతున్న మూసి మురికి నీటిని సాగు జలాలుగా తీసుకురావాలని కోరుతూ కొందరు కాంగ్రెస్ నేతలు చేపట్టిన సమావేశం రసాభాసగా మారింది. సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామంలో మంగళవారం ఆందోల్ మైసమ్మ మూసి జలసాధన సమితి పేరుతో పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అన్ని పార్టీల నాయకులు, రైతులు పాల్గొనాలని కాంగ్రెస్ నాయకుడు మన్నె నర్సిరెడ్డి సోషల్ మీడియా ద్వారా కోరారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మన్నె ఇంద్రసేనారెడ్డి, బిఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు నర్రి నరసింహ, నల్పరాజు రమేష్, జక్కర్తి పాపయ్య తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నిర్వాహకులతో మాట్లాడుతూ మూసి జలాలలో కంపెనీల రసాయనాలు కలిసి వస్తున్న నీటితో పండించిన పంటలు, పాలు, కూరగాయలు తినడానికి వీలు లేకుండా ఉన్నాయని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు మూసి నీటి కోసం ఎందుకు ఆరాటపడుతున్నార ని నిలదీశారు. ఈ కాలుష్య నీటితో పంటలు

వివరాలు 5లో..

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు
- సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం
- ప్రతీ పరీక్ష కేంద్రం లో సీసీ కెమెరాలు ఏర్పాటు.
- విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాల కు చేరుకోవాలి:
- పరీక్ష కేంద్రాలకు సెల్ ఫోన్లు, ఎలాంటి పరికరాలు అనుమతి లేదు

వివరాలు 2లో..



### తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల,

## కళాశాలను ఆకస్మికంగా తనిఖీ

పాఠశాలలో విద్యార్థినిలకు గుణాత్మక విద్యను అందించాలి
పాఠశాల చుట్టూ ఎలాంటి ముళ్లపొదలు లేకుండా పిచ్చి మొక్కలన్నింటిని తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలి
విద్యార్థులు ఎవరు అనారోగ్యం పాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి



వివరాలు 2లో..

# ఘనంగా సంధ్య పార మెడికల్ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీ



**భువనగిరి,మార్చ్ 4(ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణం లోని ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో సంధ్య పారా మెడికల్ కళాశాల,విద్యార్థులు ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించ డం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా,విచ్చేసిన కళాశాల కరెస్పాం డంట్ సింగణబోయిన మల్లేశం మాట్లాడుతూ,వృత్తి విద్య కోర్సుల ద్వారా, విద్యా ర్థులకు మంచి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని విద్యార్థులకు దిశా నిర్దేశం చేసారు.అలాగే ప్రిన్సిపాల్ గోద సంపత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థు లు క్రమ శిక్షణగా ఉండి,కష్టపడి కాకుండ ఇష్టపడి బాగ చదువుకొని ఉన్నత మైన ఉదో ్యగాల్లో స్థిర పడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యా యులు వెంకట్ రాజు నవనీత, మల్లేష్,మహేందర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీ మాజీ ప్రజా ప్రతినిధికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి



**తుంగతుర్తి, మార్చి 4, (ప్రజా జ్యోతి)** తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మరో మారు తన ఉదారతను చాటుకున్నారు. బ్లాక్ ఫంగస్ క్యాన్సర్ తో బాధపడుతున్న ఒక రోగికి మంగళవారం తన వంతు ఆర్థిక సహాయం పంపించారు. తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి తునికి ఉపేంద్ర గత కొంతకాలంగా బ్లాక్ ఫంగస్ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని తన వంతు సాయంగా రూ.10000 వేల రూపాయలను వైద్య ఖర్చుల నిమిత్తం మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్యకు పంపించగా మంగళవారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల సమక్షంలో ఉపేంద్ర కు నగదును అందజేశారు. ఉపేంద్ర త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కిషోర్ కుమార్ చేసిన సహాయం ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు, కొండగడుపుల నాగయ్య, జక్కి సతీష్, తప్పట్ల ఎల్లయ్య, సింహాద్రి, కరుణాకర్, గోపగాని వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలో పాల్గొన్న కె ఆర్ ఆర్ కళాశాల విద్యార్థులు



**కోదాడ టౌన్, మార్చి 4 (ప్రజా జ్యోతి):**ప్రభుత్వ డిగ్రీ కళాశాలల రాష్ట్ర స్థాయిలో నిర్వహించినటువంటి జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టులో కేఆర్ఆర్ కళాశాల కోదాడలో అర్థశాస్త్ర విభాగం కు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పాల్గొనడం జరిగింది. ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 21 కళాశాల విద్యార్థులతో పోటీలో పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను యేలికి తీయడానికి ఇలాంటి స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడతాయి, ఈ పోటీల్లో అర్థశాస్త్ర విభాగంలో . అనిల్, . విజయ్ కుమార్, చైతన్య, జి. రాకేష్, . వీరబాబు, వి ద్యార్థులు మరియు అధ్యాపకులు డాక్టర్ కే. సైదులు హైదరాబాదు లోని ఇందిరా ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలో పాల్గొని ప్రశంస పత్రాలను అందుకోవడం జరిగింది. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హదసరాని మేడం మరియు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చందా అప్పారావు మరియు అధ్యాపకులు అభినందించడం జరిగింది.

# ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం**

**సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం**

**ప్రతీ పరీక్ష కేంద్రం లో సీసీ కెమెరాలు ఏర్పాటు.**

**విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాల కు చేరుకోవాలి:**

**పరీక్ష కేంద్రాలకు సెల్ ఫోన్లు, ఎలాంటి పరికరాలు అనుమతి లేదు**

**గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు**

**ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్ష**

**యాదాద్రి భువనగిరి జిల్లాలో 29 పరీక్షా కేంద్రాలు, 12,558 మంది విద్యార్థులు పరీక్షలవ్రాయనున్నారు.**

**ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలి**

**విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలి**

**యాదాద్రి భువనగిరి, మార్చి 04(ప్రజాజ్యోతి)** జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు



జరుగుతాయని , ఇంటర్ పరీక్షలకు మొత్తం 12,558 మంది విద్యార్థులు హాజరూనుండగా, 29 పరీక్షా కేంద్రాలలో, ప్రథమ సంవత్సరం 6208,ద్వితీయ సంవత్సరం 6350మొత్తం 12,558 విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని, ఇందుకు 29 చీఫ్ సూపరెండెంట్లు,29 శాఖల అధికారులు, ఫ్లయింగ్ , సిట్టింగ్ స్క్వాడ్స్ లను నియమించడం జరిగిందన్నారు.పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని , గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు సమయానుకూలంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని, నిరంతర విద్యుత్ సరఫరా కు అంతరాయం కలగకుండా చూడాలని నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేరేలా చర్యలు చేపట్టాలని, పోస్టల్ అధికారులు ప్రశ్నా పత్రాలను జాగ్రత్తగా తరలించాలని, పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, సెల్ ఫోన్లు , ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రాల లో అనుమతి లేదని స్పష్టం చేశారు.పరీక్ష వ్రాసే సమయం లో అరగంట కొకసారి బెల్ మోగుతుందని, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు, పోలీస్ బందోబస్తు, తదితర ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించడం , ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి , ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను నియమిస్తూ ఫస్ట్ ఎయిడ్ కిట్ తో అందుబాటులో ఉండాలని, కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలనీ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒత్తిడి కి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని, అల్ ది బెస్ట్ తెలిపారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఇంటర్మీడియట్ విద్యాధికారి, రమణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల,

# కళాశాలను ఆకస్మికంగా తనిఖీ

**పాఠశాలలో విద్యార్థినిలకు గుణాత్మక విద్యను అందించాలి**

**పాఠశాల చుట్టూ ఎలాంటి ముళ్లపొదలు లేకుండా పిచ్చి మొక్కలన్నింటిని తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలి**

**విద్యార్థులు ఎవరు అనారోగ్యం పాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ మార్చి 04(ప్రజాజ్యోతి ప్రతినిధి):** కొండమల్లేపల్లి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ కళాశాలలో గతంతో పోలిస్తే పరిస్థితులు ఎంతో బాగున్నాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కితాబునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కొండమల్లేపల్లి లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ వంటగది, స్టోర్ రూమ్, కూరగాయలు, బియ్యం నిల్వ ఉంచే స్థలాలను, శుభ్రం చేసే స్థలం, తరగతి గదులను, కళాశాల పరిసరాలను, పరిశుభ్రతను పరిశీలించారు. గతంలో తాను సందర్శించినప్పుడు పాఠశాలలో పరిశుభ్రత సరిగా లేదని, ప్రస్తుతం కిచెన్ తో పాటు, పరిసరాలు అన్ని శుభ్రంగా ఉండడం, అలాగే బియ్యం నిల్వంచే చోట స్టాండ్లు ఏర్పాటు చేయడం, కొత్త స్టవ్ లు, కూరగాయలకు స్టాండ్ ఏర్పాటు చేయడం పట్ల కలెక్టర్ ప్రిన్సిపాల్ ను, సిబ్బందిని అభినందించారు. వంటగదిని, డైనింగ్ ను, బియ్యం , కూరగాయలు నిల్వంచే ప్రదేశాలన్నింటిని ఎల్లప్పుడు శు భ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ 8 వ తరగతి ఏ సెక్షన్ కి వెల్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థినిలతో ఇంగ్లీష్, మాథ్స్ పై వివిధ రకాల ప్రశ్నలను అడిగి జాబులను రాబట్టారు. నాలెడ్జ్ స్పెల్లింగ్ తో పాటు, మ్యాథమెటిక్స్ లో అడిగిన అన్ని ప్రశ్నలకు విద్యార్తినిలు సరైన సమాధానాలు చెప్పడం పట్ల వారిని అభినందించి చాక్లెట్లు పంపిణీ చేశారు. పాఠశాలలో విద్యార్థినిలకు గుణాత్మక విద్యను అందించాలని, అన్ని అంశాల పట్ల అవగాహన కలిగి ఉండేలా తీర్చిదిద్దాలని, అలాగే పాఠశాల చుట్టూ ఎలాంటి ముళ్లపొదలు లేకుండా పిచ్చి మొక్కలన్నింటిని తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలని, ఎప్పటిలాగే వంటగదని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు ఎవరు అనారోగ్యం పాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ ఎం. షారీలు, కొండమల్లేపల్లి ఎంపీడీవో బాలరాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చిరునవ్వులతో సాగేదే పాఠశాల విద్య

**- ప్రిన్సిపాల్ మల్లయ్య**

**- శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం**




**తుంగతుర్తి, మార్చి 4, (ప్రజా జ్యోతి)** చిరునవ్వులతో సాగే బాల్యం అందరి జీవితంలో ఎంతో విలువైన సమయమని, మనలో అందరికీ చిన్నప్పటి పాఠశాల, క్లాస్ రూమ్ లోకి సంబంధించి ఎన్నో మధురానుభూతులు ఉంటాయని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ పందిరి మల్లయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను చక్కగా పాటించాలని అందుకోసం లక్ష్యాలు సాధించే విధంగా శ్రమించాలని అన్నారు. తరగతి గదిలో బోధించిన విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపడంతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు జీవితంలో తొలిమెట్టు పాఠశాల అని క్రమశిక్షణతో విద్యా విలువలను మెలకువలను ఉపాధ్యాయుల నుండి నేర్చుకొని ప్రతి ఒక్కరూ 10 జిపిఏ తో పాటు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. పాఠశాల విద్య విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో పయోగపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరిలో నీతి నిజాయితీ క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి ఆశయాలను సాధించే దిశగా ప్రయత్నం చేయాలన్నారు అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎండి నజీర్,కె వెంకట గోపాల్,ఉపాధ్యాయులు జి లింగమూర్తి, .సురేష్,.అనిత,రాధా,స్వప్న ఉమా,మున్ని తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ...



**హాలియా,మార్చి4(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని పొట్టేవాణి కుంట తండా ప్రాథమిక పాఠశాల లో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారిగా రమావత్ మహేశ్వరి, మండల విద్యాధికారి రమావత్ కిషోర్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భానావత్ సంగీత,పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా రమావత్ హర్షకుమారి ,ఉపాధ్యాయులుగా వంశీ,మధుమతి,మధుశ్రీ,సాయికు మార్,అర్జున్,గుగులోతు అంజలి, సాత్విక్ లు వ్యవహరించి పలువురిని మంత్ర ముగ్దులు చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఇరుమాది పాపిరెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.వివిధ పాత్రలను పోషించిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.సిహెచ్.సంధ్య, గంగమ్మ పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలు....కూలర్ కు పెరిగిన గిరాకీ...

**-సరికొత్త మోడల్స్ లో ప్రజలకు అందుబాటులోకి**

**-ప్రిడ్జ్, కుండల కొనుగోలుకు ఆసక్తి**

**నిడమనూరు,మార్చి04(ప్రజాజ్యోతి):** ఈసారి వేసవి కాలం కంటే ముందే ఎండలు ముదిరాయి. సామాన్యంగా ఏప్రిల్ నుంచి ఎండ తీవ్రత పెరగాల్సి ఉండగా.. అంతకముందే ఫిబ్రవరి చివరి వారం నుంచి పెరుగుతూ వస్తుంది. మార్చి మొదటి వారంలోనే 38 డిగ్రీల తీవ్రత ఉండటంతో ప్రజలు ఉక్కపోతతో సతమతమవుతున్నారు.. ఉక్కపోత నుంచి రక్షణకు కూలర్లను కొనుగోలు చేస్తున్నారు. దీంతో కూలర్లకు గిరాకీ పెరిగింది. వివిధ మాడళ్లల్లో పలువురు వ్యాపారులు కూలర్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. వీటితో చల్లటి నీటి కోసం కుండలు, ప్రిడ్జ్లో పాటు ఏసీలను కొనుగోలు చేస్తున్నారు.

**-వేసవికాలం రాగానే మనందరికీ గుర్తొచ్చేవి ఫ్రిడ్జ్, కూలర్లు...**

వేసవికాలం రాగానే మనందరికీ గుర్తొచ్చేవి ఫ్రిడ్జ్, కూలర్లు.ఎండ నుంచి రక్షణకు, వేసవి తాపానికి ప్రతి ఇంట్లో ఇవి దర్శనమిస్తుంటాయి. వేసవికాలం వస్తున్న సందర్భంలో మండలంలో ఫ్రిడ్జ్ కూలర్ ల విక్రయాలు జోరందుకున్నాయి. ఎండాకాలం దృష్ట్యా ఉక్కపోత నుంచి రక్షణ పొందేందుకు ఇప్పటినుంచి వీటి చూపుతున్నారు. దీంతో మండలంలోని పలు ఎలక్ట్రానిక్ దుకాణాలలో ఇప్పటికే వ్యాపారస్థులు సరికొత్త మోడల్లలో కూలర్లను ఫ్రిడ్జ్ను అందుబాటులో ఉంచారు. మధ్య తరగతి వారికి సైతం ధరలు అందుబాటులో ఉండే విధంగా వ్యాపారస్తులు వివిధ వెరైటీలలో విక్రయానికి సిద్ధమయ్యారు. వీటి ధర మోడల్ ని బట్టి రూ 2 వేల నుంచి 25 వేల వరకు ఉన్నట్లు సమాచారం. ఎండాకాలంలో వీటి డిమాండ్



ఎక్కువగా ఉండడంతో అధిక మొత్తంలో స్టాక్ అందుబ టులో ఉంచారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే కస్టమర్ల కోసం డోర్ డెలివరీ సార్యాన్ని అందుబాటులో ఉంచినట్లు వారు తెలిపారు

**- క్రమంగా పెరుగుతున్న గిరాకీః శ్రీరామ ఎలక్ట్రానిక్స్, ఎంటర్ప్రైజెస్ , పగడాల శ్రీరాములు**

ఈసారి ఎండలు ముందుగానే ముదిరాయి. దీంతో కూలర్లకు గిరాకీ పెరుగుతుంది. ప్రజల అవసరాలకు అనుగుణంగా వివిధ మోడళ్లలో కూలర్లను అందుబాటులోకి తీసుకొచ్చాం. గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం నాణ్యత ప్రమాణలతో కూడిన కూలర్లు, ఫ్రిడ్జ్ లను వివిధ మోడల్స్ లలో అందుబాటులో ఉంచాం. వీటిని సరసమైన ధరలకే కంపెనీ వారంటీతో సహా వినియోగదారులకు విక్రయిస్తాం. గ్రామీణ ప్రాంతాల వారి కోసం డోర్ డెలివరీ సౌకర్యం కూడా అందుబాటులో ఉంచాం.

# అక్రమంగా పశువులను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు





**మల్లేపల్లి,ఫిబ్రవరి 4, (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని చెన్నారం గేటు వద్ద మంగళవారం ఉదయం 4 గంటల సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి మరియు సిబ్బంది చెన్నారం గేటు వద్ద అక్రమంగా పశువుల రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు వెళ్లి తనిఖీలు నిర్వహించగా ఓ మినీ డీసీఎం పట్టుకొని తనిఖీ చేయగా అందులో 16 గోవులు ఉన్నట్లు గుర్తించారు. ఆ మినీ డీసీఎంను సీజ్ చేసి పశువులను నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ లోని గురునానక్ గోశాలకు పంపించి ఇద్దరు వ్యక్తులు యాచారపు రమేష్ తండ్రి కృష్ణయ్య మరియు యాచారపు శేఖర్ తండ్రి కృష్ణయ్యలను పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.అక్రమంగా పశువుల రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగింది.

# అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత



**మల్లేపల్లి,ఫిబ్రవరి 4, ( ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని కేశ్య తండా దగ్గర మంగళవారం ఉదయం 5 గంటల సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు ఓ మినీ డీసీఎం లో అక్రమంగా పిడిఎస్ బియ్యం రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు స్థానిక కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి మరియు సిబ్బంది తో కలిసి మండల పరిధిలోని కేశ్య తండ దగ్గర వాహనాలు తనిఖీ చేయగా మినీ డీసీఎం లో 60 బస్తాలు సుమారు 35 క్వింటాల పిడిఎస్ బియ్యం లోడుతో రాగా పట్టుకోవడం జరిగినది. ఇట్టి బియ్యాన్ని రవాణా చేయుచున్న సోమ రామకృష్ణ తండ్రి నరసింహ, కాజా అబ్దుల్ రహమాన్ తండ్రి నిజాముద్దీన్ మరియు ఎండి మాజీద్ నల్లగొండ లను అరెస్ట్ చేసి బియ్యాన్ని డీసీఎం ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ పట్టుకొని వచ్చి కేసు నమోదు చేయడం జరిగింది. అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై రామ్మూర్తి ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## అడ్డగూడూరు మండల కేంద్రంలో

# బిజెపి నాయకుల సంబరాలు

**అడ్డగూడూరు మార్చి 4 (ప్రజా జ్యోతి )** ఉమ్మడి కరీంనగర్,నిజామాబాద్, మెదక్,అదిలాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తపాస్ బలపరిచిన బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య గెలుపు సందర్భంగా అడ్డగూడూరు మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి,మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు మాట్లాడుతూ..విద్యావంతులు ఉపాధ్యాయులు విద్యార్థులు భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించి తెలంగాణలో మార్పు కావాలని ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్కా కొమురయ్య ను గెలిపించడం జరిగిందన్నారు.బిజెపి అభ్యర్థులకు ఓటు వేసిన ఉపాధ్యాయుల సంఘాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన ప్రజా సమస్యల అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం పోరాటం చేస్తుందన్నారు.గెలుపు ఓటమిలు సంబంధం లేకుండా ప్రజలలో ఉండే పార్టీ బిజెపి పార్టీయే అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలు గెలిచే విధంగా పని చేస్తాము అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు కొత్తూరు నవీన్ కుమార్, లింగాల నరసింహ గౌడ్, మండల ఉపాధ్యక్షులు మరాటి కుమారస్వామి,జిల్లా మాజీ కార్యదర్శి లింగాల శ్యాంసుందర్ రెడ్డి, మండల మాజీ



అధ్యక్షులు మేకల ఇమ్మానియేల్, మండల కార్యదర్శి దేశ బోయిన నాగరాజు, బూత్ అధ్యక్షులు కూరాకుల యాదగిరి, వెల్దవి బూత్ అధ్యక్షులు నిమ్మల రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద బి.ఎన్.ఎస్. 163 సెక్షన్ అమలు : ఎస్ఐ.అజయ్ కుమార్




**నడిగూడెం, మార్చి 4, ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలో మార్చి 5 నిండి 25 జరగనున్న ఇంటర్ వార్షిక పరీక్షల నేపథ్యంలో నడిగూడెంలోని పరీక్ష కేంద్రాలు గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రాంతంలో పరీక్షలు పూర్తయింతవరకు వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు బి.ఎన్.ఎస్ 163 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్సై.జి. అజయ్ కుమార్ మంగళవారం తెలిపారు. పరీక్షా సమయంలో జిరాక్స్ సెంటర్ లు,ఇంటర్నెట్ సెంటర్ లు తీయరాదని సూచించారు.

## తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్ష లకు హాజరవుతున్న విద్యార్థులకు శుభాశీస్సులు

### నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య



**నార్కట్ పల్లి మార్చి 4( ప్రజా జ్యోతి):** కష్టంతో కాకుండా ఇష్టంతో? ఆత్మవిశ్వాసం తో ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని కోరుకుంటూ... నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య విద్యార్థినీ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

## అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు :ఎస్పి శరత్ చంద్రపవార్



**నార్కట్ పల్లి మార్చి 4( ప్రజా జ్యోతి)**బీ నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం అమ్మనబోలు మూసి పరివాహక ప్రాంతంలో ఇసుక రిచ్ ఆకస్మికంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. అక్రమ ఇసుక రవాణా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని? అదేవిధంగా అక్రమ ఇసుక రవాణా అడ్డు వేటకు చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని? ప్రతి వాహనాల వివరాలు సేకరించి నోట్ చేసుకోవాలని సిబ్బందికి ఆదేశం జారీ చేశారు. అక్రమ ఇసుక తరలించిన వారికి సహకరించిన వారికి కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట డి.ఎస్.పి శివరాం రెడ్డి? సి ఐ నాగరాజు? ఎస్సై క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## క్షతగాత్రుడికి ఆర్థిక సాయం...



**హాలియా,మార్చి4(ప్రజా జ్యోతి)** తమతో పాటు టైలర్ వృత్తిని చేస్తూ జీవితం కొనసాగిస్తున్న టైలర్ ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం పై నుంచి క్రిందపడి కాలు విరిగి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తోటి టైలర్ కి హాలియా టైలర్స్ అసోసియేషన్ ఆర్థిక సాయం అందజేశారు.మంగళవారం ప్రమాదం సంభవించి కాలు విరిగి కొన్ని రోజులు గా ఆర్థిక ఇబ్బందు లు ఎదుర్కొంటున్న క్షతగాత్రుడు కొంగరి రవి ఇంటికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకొని వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అయిటి పాముల శ్రీనివాస్,సెక్రటరీ ముసిని యాదగిరి,గౌరవ అధ్యక్షులు గడ్డం రమణయ్య,ఆదిముల్ల ఆంజనేయులు,కోశాధికారి అయిటి పాముల రాము,గడ్డం కృష్ణ, హరిబాబు,చిట్టిమల్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాస చారి,మంగయ్య,గడ్డం శ్రీను,కరుణాకర్,చైతన్య నాయక్, పున్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుడిపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

### మహిళలు పౌష్టికాహార లోపంతో బాధపడకుండా అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి







**నల్గొండ మార్చి 04(ప్రజాజ్యోతి ప్రతినిధి):** గ్రామీణ ప్రాంత మహిళలు పౌష్టికాహార లోపంతో బాధపడకుండా అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా గుడిపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించిన సందర్భంలో ఎక్కువ మంది సిబ్బంది సెలవులో ఉండడం పై వారి సెలవు చీటీలను తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిధిలో శిశు మరణాల సంఖ్యను, ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, వివిధ రకాల జబ్బులతో ఆసుపత్రికి వస్తున్న పేషంట్ల వివరాలను వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ద్వారా జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో రక్తహీనత ఉన్న మహిళలు ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉండడం గుర్తించిన జిల్లా కలెక్టర్ ఎందుకు ఎక్కువ మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని డాక్టర్ ను ప్రశ్నించగా.....? పౌష్టికాహార లోపం కారణమని డాక్టర్ తెలిపారు. మహిళల్లో పౌష్టికాహార లోపం ఉన్నట్లయితే వారు వివిధ రకాల జబ్బులకు గురయ్యేందుకు అవకాశం ఉందని, అందువల్ల అలా కాకుండా గ్రామీణ ప్రాంత మహిళల్లో పౌష్టికాహారం పై అవగాహన కల్పించేందుకు అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో వచ్చే వారం ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆమె చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆసుపత్రి లోని వివిధ వార్డులు, అన్ని గదులు, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ రిజిస్టర్, పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీవో పద్మ ,గుడిపల్లి తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అవసరం మేరకు యూరియా ఏర్పాటు చేస్తున్నాం

### తుంగతుర్తి సొసైటీలో అందుబాటులో యూరియా

### సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు



**తుంగతుర్తి,మార్చి 4, (ప్రజా జ్యోతి)** ప్రస్తుత సీజన్లో తుంగతుర్తి రైతు సేవా సహకార సంఘం సొసైటీలో రైతులకు యూరియా అందుబాటులో ఉందని దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి జిల్లా డీసీసీబీ, డీసీఎంఎస్ డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. మంగళవారం సొసైటీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రస్తుత సీజన్లో ఇప్పటివరకు రైతులకు యూరియా దాదాపుగా 5000 పైగా బస్తాలు విక్రయించామని తెలిపారు. ప్రస్తుతం రైతులకు తమ సొసైటీలో అందుబాటులో ఉందని తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని తమ సొసైటీ మరో వెయ్యి బస్తాల యూరి యా కోసం డీడీలు చెల్లించామని త్వరలో యూరియా తమ సొసైటీకి దిగుమతి అవుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశానుసారం ఈ సీజన్లో తమ సొసైటీ ద్వారా రైతులందరికీ యూరియా ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు. విషయంలో ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి యూరియాను సకాలంలో రైతులకు ఇప్పించేందుకు కృషి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతులు ఎవరు యూరియా లేదని ఆందోళన చెందవద్దని అన్నారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ సమావేశంలో సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది యాదగిరి, మహేష్ ,ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

### - మిర్యాలగూడలో ఏడు కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి

**మిర్యాలగూడ,మార్చి 04, ( ప్రజాజ్యోతి ):** నేటి నుండి మొదలయ్యే ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ఇంటర్ పరీక్షలకు మిర్యాలగూడ పట్టణంలో ఏడు కేంద్రాలలో అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. పరీక్షలకు హాజరై విద్యార్థులకు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు అధికారులు పేర్కొన్నారు. పరీక్షలు ఉదయము 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులు పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాలు లోపు పరీక్ష హాలులోకి వెళ్లేందుకు అవకాశం కల్పించారు. మిర్యాలగూడ పట్టణంలోని కేవీఎన్ జూనియర్ కళాశాల, హనుమాన్ పేటలోని కేవీఎన్ బాలికల (సాకేత) జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, హనుమాన్ పేట బైపాస్ సమీపంలోని సాంఘిక గురుకుల రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల, వాగ్దేవి జూనియర్ కళాశాల, సీనాప్సి జూనియర్ కళాశాల, శ్రీ గౌతమి జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ తో సిబ్బందిని నియమించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు పరీక్షలు జరిగే సమయంలో మిర్యాలగూడ పట్టణంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని అధికారులు ఆదేశించారు.



# సాగునీటికి మూసి నీళ్లు వద్దే వద్దు.. కృష్ణా నీళ్లే ముద్దు

**స్పష్టం చేసిన బిఆర్ఎస్, సిపిఐ నేతలు**

**మూసి నీళ్ల మళ్లింపు కోసం సర్వేల్ లో జలసాధన పేరుతో సమావేశం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దన్న నీటిని కాంగ్రెస్ తెస్తుందా..?**

**మూసి రసాయన నీళ్లుతో ప్రజలు చావాలా.. అంటూ నిలదీసిన బిఆర్ఎస్ నేతలు**

**మూసి నీళ్లే ముద్దు అంటున్న కాంగ్రెస్ సిపిఎం నేతలు**







**సంస్థాన్ నారాయణపురం, మార్చి 04, (ప్రజాజ్యోతి) :** కంపెనీల రసాయనాలతో పారుతున్న మూసి మురికి నీటిని సాగు జలాలుగా తీసుకురావాలని కోరుతూ కొందరు కాంగ్రెస్ నేతలు చేపట్టిన సమావేశం రసాభాసగా మారింది. సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామంలో మంగళవారం ఆందోల్ మైసమ్మ మూసి జలసాధన సమితి పేరుతో పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అన్ని పార్టీల నాయకులు, రైతులు పాల్గొనాలని కాంగ్రెస్ నాయకుడు మన్నె నర్సిరెడ్డి సోషల్ మీడియా ద్వారా కోరారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మన్నే ఇంద్రసేనారెడ్డి, బిఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు నర్రి నరసింహ, నల్పరాజు రమేష్, జక్కర్తి పాపయ్య తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నిర్వాహకులతో మాట్లాడుతూ మూసి జలాలలో కంపెనీల రసాయనాలు కలిసి వస్తున్న నీటితో పండించిన పంటలు, పాలు, కూరగాయలు తినడానికి వీలు లేకుండా ఉన్నాయని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు మూసి నీటి కోసం ఎందుకు ఆరాటపడుతున్నారని నిలదీశారు. ఈ కాలుష్య నీటితో పంటలు పండించి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే మూసి నది వెంట ఉన్న గ్రామాల రైతులు పండించిన పంటలను వారే తినకుండా ఇతర ప్రాంతాలలో అమ్ముకుంటున్నారని గుర్తు చేశారు. భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమై స్వచ్ఛమైన నీరంతా రసాయనాలు గా మారుతాయని నిలదీశారు. దివీస్ వంటి కొన్ని కంపెనీల కోసం మూసీ జలాలను మళ్లించాలని కోరడం సరి అయింది కాదని స్పష్టం చేశారు. సమావేశం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకుడు మన్నె నర్సిరెడ్డి, సిపిఎం నేతలు కొందరితో బిఆర్ఎస్ నేతలు వాగ్వాదానికి దిగారు. ఎవరి ప్రయోజనాల కోసం మూసి జలాలు కావాలంటున్నారని ప్రశ్నించారు. మూసి జలాలు కావాలంటే కృష్ణా జలాలు ఇక ఈ ప్రాంతానికి ఎప్పటికీ రావని ఆందోళన వ్యక్తం చేశారు. కృష్ణా జలాల కోసం పోరాటం చేద్దామని వారు పిలుపునిచ్చారు. అనంతరం సమావేశాన్ని బహిష్కరించి వెళ్లిపోయారు.

**మూసి జలాలలే కావాలి కాంగ్రెస్ సిపిఎం నేతలు**

సంస్థాన్ నారాయణపురం మండలం లో సాగునీటి కోసం మూసి నీటిని మళ్లించి చెరువులు నింపాలని మన్నె నర్సిరెడ్డితో పాటు కొందరు కాంగ్రెస్ నాయకులు, సిపిఎం నాయకులు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, దోనూరు నర్సిరెడ్డి, గుంటోజు శ్రీనివాస్ చారి, మరి కొందరు ఇతర పార్టీలకు చెందిన నాయకులు సర్వేల్ గ్రామ సమావేశంలో కోరారు. ఎన్నో ఏళ్లుగా సాగునీరు లేని సంస్థాన్ నారాయణపురం, మునుగోడు, చౌటుప్పల్ లోని కొన్ని గ్రామాలకు మూసి నీరే శరణ్యమని వివరించారు. మూసి నీటితో చెరువులు నింపి సాగునీరుగా ఉపయోగించాలని కోరారు.

**కృష్ణా జలాలే ముద్దు మూసి నీళ్లు వద్దు**
**మూసి నీటిని వ్యతిరేకించిన సిపిఐ నేతలు**

సర్వేల్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన సమావేశానికి ముందే సోషల్ మీడియాలో మూసి రసాయన మురికి నీటి పై మాటల యుద్ధం సాగింది. సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు మన్నే నర్సిరెడ్డి తో సిపిఐ మండల సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య రసాయనాలతో కూడిన మూసి మురికి నీటిని ఎందుకు కావాలంటున్నారని నిలదీశారు. కేవలం దివిస్ ఇతర కంపెనీల ప్రయోజనాల కోసమే కొందరు నాయకులు రసాయనాలతో ప్రవహించే మూసి నీటిని సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్, మునుగోడు మండలాలలోని కొన్ని గ్రామాలలోని చెరువులను నింపాలని కోరుతున్నారని ఆరోపించారు. ఇరువురి నేతల మధ్య మూసి మురికి నీటిపై ప్రశ్నల యుద్ధం సాగింది. కృష్ణ జలాల కోసం తమ పార్టీ ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నదని చిలువేరు అంజయ్య స్పష్టం చేశారు. కృష్ణా జలాలు కావాలి తప్ప మూసి మురికి నీరు వద్దని స్పష్టం చేశారు. కృష్ణా జలాల కోసం తమ పార్టీ పోరాటం కొనసాగుతుందని వివరించారు. ఎవరి పోరాటం వారిదేనని తాము మూసి జలాల కోసమే పోరాడుతామని మన్నే నర్సిరెడ్డి సోషల్ మీడియా ద్వారా స్పష్టం చేశారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు సవ్యంగా నిర్వహించేందుకు 144 వ సెక్షన్ ను విధించాలి
### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ మార్చి 04(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఈనెల 5 నుండి 25 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు సవ్యంగా నిర్వహించేందుకు గాను పరీక్షలు నిర్వహించే కేంద్రాల పరిధిలో 144 వ సెక్షన్ ను విధించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లాలోని తహసిల్దార్లను ఆదేశించారు. ఈ మేరకు ఆమే ఉత్తర్వులు జారీ చేస్తూ ఇంటర్మీడియట్ పరీక్షల సక్రమ నిర్వహణకు గాను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పరీక్షలు జరిగే కేంద్రాల పరిధిలో పరీక్షలు జరిగే సమయంలో 200 మీటర్ల పరిధిలో 144 వ సెక్షన్ విధించాలని ఆదేశించారు. అంతేకాక పరీక్షయ కేంద్రాలకు దగ్గరలో ఉన్న అన్ని జిరాక్స్ కేంద్రాలను పరీక్షలు నిర్వహించే సమయంలో మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఎఐటియుసి నాయకుల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం



**నాంపల్లి,మార్చి,04(ప్రజా జ్యోతి):**ఎఐటియుసికి చెందిన అంగన్‌వాడీ టీచర్లను మరియు నాయకులను సోమవారం అర్ధరాత్రి నుండి అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌లలో అక్రమంగా బంధించటాన్ని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ %ఛ% హెల్పర్స్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ్మ మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు.నాంపల్లి లో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలోని పోలీసులు ముందస్తు నోటీసు సమాచారం ఇవ్వకుండా అంగన్‌వాడీ టీచర్ల ఇండ్లపై పోలీసు వాహనాలతో వచ్చి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో బంధించటం అప్రజా స్వామికమని ఎఐటియుసి అనుబంధ సంఘం అంగన్‌వాడీ అసోసియేషన్ ఏలాంటి పోరాట పిలుపు ఇవ్వకుండా ఇంటలిజెన్స్ వ్యవస్థ అర్ధరాత్రి కలలు కని తెల్లవార్లు ఎఐటియుసి అంగన్‌వాడీ నాయకుల, టీచర్లను భయభ్రాంతులకు గురిచేసి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్భంధించటం సైరనది కాదన్నారు. అరెస్టు కాబడిన అంగన్‌వాడీ టీచర్లను, నాయకులకు కనీసం మంచినీరు కూడా ఇవ్వకుండా పోలీస్ స్టేషన్‌లలో పెట్టి 4 గంటల వరకు వదిలేది లేదని పోలీసులు భీష్మించి కూర్చోవటాన్ని వారు తప్పుబట్టారు. అక్రమ అరెస్టుల గురించి తెలుసుకున్న ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ ఇంటలిజెన్సీ అధికారులను సంప్రదించగా అరెస్టు చేయడానికి గల కారణాలు మాకు తెలియదని వారు చెప్పటాన్ని బట్టి చూస్తే పోలీసులే ఏకపక్షంగా కార్మిక నాయకురాండ్లపై తప్పుడు పద్దతులలో అరెస్టు చేసి పోలీసులు నిర్భందించటం మానవ హక్కులకు వ్యతిరేకమని అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేసే హక్కు ఎవరికైనా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి విరుద్ధంగా జరుగుతున్న అక్రమ అరెస్టులను ఆపాలని, భవిష్యత్తులో ఇలాంటివి పునారవృతం అయితే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) రాష్ట్ర కోశాధికారి ప్యారీజాన్‌తో పాటు కవిత, ఉమాదేవి, సులోచన, రమ, సుశీల, సుచిత్ర, శోభ, రమాలను తెల్లవారు జామున 5 గంటల నుండి రాష్ట్ర వ్యాపితంగా అరెస్టులు చేసి, అక్రమ నిర్భందాలకు గురిచేసిన పోలీసు అధికారులను, ప్రభుత్వ తీరును వారు ఖండిరచారు. అరెస్టు చేసిన వారందర్నీ వెంటనే బేషరతుగా విడుదల చేయాలని కోరారు.

# ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలి

### - సిపిఎం రాష్ట కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరి రావు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 04(ప్రజాజ్యోతి):**సమాజంలో ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నమ్మాది వెంకటేశ్వర్లుకొలిశెట్టి యాదగిరి రావులు అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో మునగాల మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన నందిపాటి వెంకటేష్ పెన్ పహాడ్ మండలం చీదేళ్ల గ్రామానికి చెందిన రెడపంగి తేజశ్రీల ఆదర్శ వివాహం జరిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్న కానుకల పేరుతో పేదల కుటుంబాలపై ఆర్థిక భారాలు పడి ఇబ్బందులు పడుతున్నటువంటి సందర్భాల్లో ఈ విధంగా ఆదర్శవంతంగా కట్న కానుకలు లేకుండా హంగు ఆర్భాటాలు లేకుండా ఆదర్శ వివాహం చేసుకోవడం అభినందనీయమని అన్నారు.ఆదర్శ,కులాంతర వివాహాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందన్నారు.ఆదర్శ వివాహం చేసుకున్న దంపతులు కుటుంబాలకే పరిమితం కాకుండా సమాజ మార్పు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా,సమాజ అభ్యున్నతికి పాటుపడే విధంగా జీవించాలని తెలిపారు.ఈ వివాహ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న టిపిడిఎల్ఎఫ్ జిల్లా కార్యదర్శి జే నరసింహారావు




సిపిఎం టూ టౌన్ కార్యదర్శి నాగమణి నర్సింహులగూడెం మాజీ సర్పంచ్ నందిపాడు వెంకన్న ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు నందిపాటి సతీష్ నాగేంద్రబాబు నాయకులు గోపాల్ దాస్ శ్రీరాములు నందిపాటి శేఖర్,మహేష్,బన్నీ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ బైకు ఢీ కొని వ్యక్తి మృతి



**వలిగొండ,మార్చి 04(ప్రజాజ్యోతి న్యూస్) :** టిప్పర్ బైకు ఢీ కొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని నాగారం సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అరూరుకు చెందిన బోగారం వెంకటయ్య (60) బోగారం రాం దాసు ఇద్దరు కలిసి మోటారు సైకిల్ పై ఆరూర్ నుండి మండలంలోని గొల్నెపల్లికి వెలుతుండగా నాగారం గ్రామ సమీపంలో అతివేగంగా వచ్చిన అశోక్‌లీలాండ్ టిప్పర్ వాహనం బలంగా వెనుక నుండి ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనంపై వెనక కూర్చున బోగారం యాదయ్య రోడ్డుపైపడడంతో టిప్పర్ యాదయ్య పై నుండి వెళ్లిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యాదయ్య అక్కడిక్కడే మృతి చెందాడు. రాం దాసుకు గాయాలు అయ్యాయి.టిప్పర్‌డైవర్ అతి వేగంతోపాటు అజాగ్రతతో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైన పల్లపు శ్రీశైలంను పోలీసులు అదుపులోకి తీసుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్తారం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు.

# నేడే ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి**

**ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష**

**భూదాన్ పోచంపల్లిలో 2 పరీక్షా కేంద్రాలు, 571 మంది విద్యార్థులు**



**భూదాన్ పోచంపల్లి, మార్చి 04(ప్రజాజ్యోతి)**తెలంగాణ రాష్ట్రంలో మార్చి 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగనున్నాయి. అందులో భాగంగా భూదాన్ పోచంపల్లి మండలంలో ఇంటర్ పరీక్షలకు మొత్తం 571 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 2 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు రాయడం జరుగుతుంది. ఇందులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 262 మందికి గాను బాలికలు 157 బాలురు 105 మంది తెలంగాణ మోడల్ స్కూల్ నారాయణగిరిలో 309 మందికి గాను బాలికలు 192 బాలురు 117 మంది పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేశారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుందని విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని అధికారులు సూచించారు.

# అక్రమంగా నిల్వచేసిన మూడు క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత



**మిర్యాలగూడ, మార్చి 04,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం శివారు కేశవ్ నగర్ కాలనీలో పేదల వద్ద సేకరించి ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన మూడు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని మంగళవారం స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై లోకేష్ తెలిపారు. గ్రామానికి చెందిన ధీరావత్ సోనీ రేషన్ కార్డు లబ్ధిదారుల నుండి తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసి ఎక్కువ ధరకు వ్యాపారులకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటుంది. ఈ క్రమంలోనే ఇటీవల సేకరించిన బియ్యాన్ని ఆరు బస్తాలలో నిలువ చేసి ఉండగా సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. సోనీ పై గతంలో కూడా కేసులు ఉన్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ద్వావింశతి (22వ) వార్షిక బ్రహ్మోత్సవలు ప్రారంభం



**భూదాన్ పోచంపల్లి, మార్చి 04 (ప్రజాజ్యోతి)**మండలంలోని కనుముక్కుల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ద్వావింశతి (22వ) వార్షిక బ్రహ్మోత్సవలు మంగళవారం శాస్త్రోక్తంగా ప్రారంభం అయ్యాయి. ఈ నెల 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. మంగళవారం రోజున ఉదయం బ్రహ్మోత్సవాంగ స్నపనం పుణ్యాహవాచనం, క్షీరాభిషేకం, పుష్పాలంకరణ, సహస్రనామార్చన, మహానైవేద్యం, తీర్థప్రసాద గోష్ఠి, అలాగే సాయంత్రం విశ్వక్సేనారాధన, ఋత్విగ్వరణం, మృత్సంగ్రహణం, అంకురార్పణం, మహా నివేదనం, తీర్థప్రసాద వితరణ పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కర్తలు మాజీ జడ్పీటీసీ కోట మల్లారెడ్డి పుష్పలత భక్తులు పాల్గొన్నారు.

# డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో 54 వ జాతీయ భద్రతా వారోత్సవాల ఉత్సవాలు




**పాలక వీడు, మార్చి 4(ప్రజా జ్యోతి ):**సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలం, భవానిపురం డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం లో 54 వ జాతీయ భద్రతా వారోత్సవాల ను తేది: 04.03.2025 మంగళ వారం నాడు, డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ (వర్క్స్), సేఫ్టీ కమిటి చైర్మెన్ అయిన యన్.శ్రీనివాస రాజు , సంస్థ చీఫ్ జనరల్ మేనజర్ ఎస్ .నాగ మల్లేశ్వర రావ్ , సేఫ్టీ కమిటి జనరల్ సెక్రటరి పి.యస్.రావ్ లు సంయుక్తంగా జెండా ఎగురవేసి, కంపెని కార్మికులు, స్టాఫ్, సెక్యూరిటి సిబ్బందితో కలిసి సంయుక్తంగా జాతీయ గీతాలాపన, భద్రతా శపథం చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ వైస్ ప్రెసిడెంట్ యన్.శ్రీనివాస రాజు , సంస్థ చీఫ్ జనరల్ మేనజర్ ఎస్ .నాగ మల్లేశ్వర రావ్ గార్లు మాట్లాడుతూ 2025 సంవత్సరపు జాతీయ భద్రతా నినాదం అయిన వికసిత భరత్ కు భద్రతా మరియు క్షేమం చాలా కీలకం గురించి వివరిస్తూ 1948 లో మొదలై 1971 లో పూర్తి స్థాయి భద్రతా నైపుణ్య మార్గదర్శకాలతో ఏర్పడిన మన "జాతీయ భద్రతా మండలి" యొక్క సూచనలకు అనుగుణంగా, నవీకరిస్తున్న మార్పు, చేర్పులతో కూడిన భద్రతా విధానాలను పాటిస్తూ, జీరో ఇన్సిడెంట్ కర్మాగారంగా డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ పేరు తెచ్చుకుందని, పని ప్రదేశాలలో, రోడ్లపై క్రమశిక్షణతో భద్రతను పాటిస్తూ తమతో పాటు అందరి కుటుంబాలను సురక్షితంగా ఉంచేలా జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షితమైన కుటుంబం, సమాజం దేశ ఆర్థిక ప్రగతికి మూలాధారం అని తెలియచేసారు, ఈ సందర్భంగా కార్మికులందరూ కలిసి భద్రతా నినాదాలతో కర్మాగారం అంతటా ర్యాలీని నివహించగా, ఇట్టి 54వ జాతీయ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ యాజమాన్యం వారు అందరికి స్వీట్లు పంపిణి చేసారు.

# ఉచిత షూస్ లకు డబ్బులు వసూలు చేసిన జడ్పిజిహెచ్ఎస్ హెచ్ఎం ను సస్పెండ్ చేయాలంటూ...!

**- సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ నిరసన**



**మిర్యాలగూడ, మార్చి 04,( ప్రజాజ్యోతి ):-** పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటు పడాల్సిన ఉపాధ్యాయులు ఛాన్స్ దొరికితే దండుకునేందుకు చూస్తున్నారు.... దేవుడు వరమిచ్చిన పూజారి కనికరించలేదన్న చందంగా... సాక్షత్తు జిల్లా కలెక్టర్ నిధులతో వచ్చిన షూస్ లకు అదనపు డబ్బులు వసూలు చేసిన మిర్యాలగూడ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలను సస్పెండ్ చేయాలంటూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళవారం స్థానిక సబ్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మకు సమర్పించిన వినతిపత్రంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడుపి ఎం.జగన్ నాయక్ మాట్లాడుతూ గతంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా కోన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి చేయడం కోసం జిల్లాలో కొన్ని పాఠశాల లు ఎంపిక చేశారు. అందులో బాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద మధ్యతరగతి విద్యార్థులకు స్కూల్, యూనిఫాం, బెల్ట్, షూ స్వయంగా కలెక్టర్ నిధుల నుంచి విద్యార్థులకు ఉచితంగా ఇచ్చారు. మిర్యాలగూడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పేద మధ్యతరగతి ఎస్సి, ఎస్టీ, బిసి విద్యార్థుల దగ్గర విద్యార్థుల కు ఇచ్చిన షూకి ట్రాన్స్ పోర్ట్ చార్జీలు ఇవ్వాలని హుకుం జారీ చేసి ఆయా తరగతి టీచర్లను ఇబ్బంది పెట్టి విద్యార్థినిల దగ్గర ఒక్కోక్కరి దగ్గర 20నుంచి 50రూపాయలు సుమారు 50,000 వేల రూపాయలు వసూలుచేస్తున్నారనిఆరోపించారు. పాఠశాలలో సుమారు 800మంది పేద మధ్యతరగతి విద్యార్థులు మారుమూల గ్రామిణ ప్రాంతాల నుండి వచ్చి ప్రభుత్వ వసతి గృహాల్లో వుండి చదువుకుంటున్న విద్యార్థుల దగ్గర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్వయంగా జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఉచిత వస్తువులకు కూడా విద్యార్థుల దగ్గర డబ్బు లు వసూలు చేయడం దుర్మార్గం అన్నారు.ఇప్పటికే ఈ పాఠశాలను ప్రస్తుతం జిల్లా కలెక్టర్ పరిశీలించి అనేక లోటుపాట్లున్నాయని స్వయంగా మందలించినా మిర్యాలగూడ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తీరులో ఏమాత్రం మార్పు రాలేదని,పేద మధ్యతరగతి విద్యార్థుల రక్తాన్ని తాగుతున్న మిర్యాలగూడ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని తక్షణమే సస్పెండ్ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమ తంతును జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా మన్నారు. తక్షణమే విద్యార్థుల దగ్గర తీసుకున్న డబ్బులను తిరిగి ఇచ్చేంతవరకు ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని అన్నారు. ఇలాంటి ప్రధానోపాధ్యాయులు ఉన్నందునే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గడానికి ప్రధాన కారణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి చేయాలని పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన చదువు అందించాలని దృఢ సంకల్పంతో ఉంటే జడ్పి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తీరు దేవుడు వరమిచ్చిన పూజారి కనికరించలేదన్న రీతిలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే సదరు ప్రదానోపాధ్యాయురాలను విధులనుండి తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న మౌనిక రాధిక వరలక్ష్మి భూలక్ష్మి రాణి తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా పాఠశాలను పరిశీలించిన డిప్యూటీ సీఈవో శిరీష



**మునగాల మార్చి 04 (ప్రజా జ్యోతి):-**మునగాల మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా పిల్లలకు అందించే ఆహారాన్ని మునగాల మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ సీఈవో శిరీష తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల సిబ్బందితో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని పదవ తరగతిలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని ఆమె తెలిపారు విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మునగాల మండలం తాడువాయి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మునగాల మండల రెవెన్యూ అధికారి వలిగొండ ఆంజనేయులు, మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, మునగాల గ్రామం పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, పాల్గొన్నారు.



# ఏ ఊరిలో తాగునీటికొరత , విద్యుత్ కోతలు ఉండకూడదు...!

**- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**- సబ్ కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం**

**- పెన్నా, ఇండియన్స్ సిమెంట్ యాజమాన్యం తో సమీక్ష**





**మిర్యాలగూడ, మార్చి 04, ( ప్రజాజ్యోతి ):** వేసవి తీవ్రత పెరుగుతుంది రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఏ ఊరిలో కూడా తాగునీటి కొరత, విద్యుత్ కోతలు లేకుండా అధికారులు కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం లో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అధ్యక్షతన ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, ఎలక్ట్రికల్,మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవి ఆరంభంలోనే ఎండలు మండిపోతున్నాయని, భూగర్భ జలాలు తగ్గిపోయే అవకాశం ఉన్నందున అధికారులు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడకుండా కోతలేని విద్యుత్ ను 24 గంటలు సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

**పరిసర గ్రామాల అభివృద్ధికి సహకరించండి...:-**

అనంతరం కలెక్టర్ అమిత్ నారాయణతో కలిసి దామరచర్ల మండలంలోని ఇండియన్ సిమెంట్, అంబుజా (పెన్నా ) సిమెంట్ కర్మాగారం అధికారులతో సమావేశం నిర్వహించారు ఎమ్మెల్యే బి ఎల్ ఆర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాక్టరీ పరిసర గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా యాజమాన్యం వారి వంతు సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ఆయా గ్రామాలలో విద్య వైద్యం వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే వాడపల్లి,ఇర్కిగూడెం, గణేష్ పహాడ్,శూన్యం పహాడ్ గ్రామాలలో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయా గ్రామాలలో సొంత నిధులతో సిమెంట్ కర్మ గారి యాజమాన్యం ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి గ్రామస్తులకు ఉచితంగా ఫిల్టర్ వాటర్ పంపిణీ చేయాలని సూచించారు, అనంతరం అధికారంతో కలిసి వాడపల్లి వద్ద ఉన్న మిషన్ భగీరథ ప్లాంటును పరిశీలించారు. ఫిల్టర్ బెడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి స్వచ్ఛమైన తాగునీటిని పరిసర గ్రామాలకు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి సమస్యలు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అమిత్ నారాయణ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్,ఎలక్ట్రిసిటీ మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ గా శ్రీపాల్ రెడ్డి గెలుపును హర్షిస్తూ.... పి ఆర్ టి యు ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ




**మిర్యాలగూడ, మార్చి 04,( ప్రజాజ్యోతి ):** పి ఆర్ టి యు అధికారిక అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి ఖమ్మం వరంగల్ నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా మిర్యాలగూడ డివిజన్ పిఆర్టియు సంఘ ఆధ్వర్యంలో మంగళవారం విజయోత్సవ ర్యాలీని స్థానిక గ్రంథాలయం నుండి బస్టాండ్ రాజీవ్ చౌక్ మీదుగా నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా రాష్ట్ర బాధ్యులు మండల విద్యాధికారి భూక్య లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ టి ఆర్ టి యు సంఘం నిరంతరం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసమే పని చేస్తుందని,ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా ఉపాధ్యాయులు సంఘాన్ని నమ్మి సంఘం బలపరిచిన వ్యక్తిని అఖండ మెజారిటీతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూన్నా మన్నారు.భవిష్యత్తులో మన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మన సమస్యలను పరిష్కరించడం కోసం ప్రయత్నం చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలునాయక్ ,వెంకన్న నాయక్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ధర్మా నాయక్ రాష్ట్ర బాధ్యులు దస్తగిరి దామోదర్ రెడ్డి చాడ శ్రీనివాస్ రెడ్డి తిరుపతి నాయక్ గుడిపాటి కోటయ్య మైనం కృష్ణయ్య,రాజు మల్లారెడ్డి శ్రీను గోవర్ధన్ రెడ్డి వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మునగాల రాంరెడ్డి ధీరావత్ కిషోర్ నాయక్ మందుల అశోక్ కుమార్ కందుల వెంకట్ రెడ్డి వంగాల ప్రభాకర్ రెడ్డి మద్దిరాల నిరంజన్ రెడ్డి అనుముల సైదిరెడ్డి కొప్పోజు శ్రీనివాస్ గుర్రం రమేష్ కంభం సైదిరెడ్డి నాతాల శ్రీనివాసరెడ్డి రంగారెడ్డి రాష్ట్ర జిల్లా బాధ్యులు జానయ్య మచ్చరగు శ్రీను నాయక్ శ్రీను విజయ్ నాగ లత సావిత్రి లక్ష్మీబాయి వాణిశ్రీ విజయదుర్గ హబీబా, ఉమా జయంతి రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు పాల్గొన్నారు..

# ధార్మిక పరిషత్ ఏర్పాటు చేయాలి

**- రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 04(ప్రజాజ్యోతి):**దేవాలయాల అభివృద్ధికి అర్చకుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే ధార్మిక పరిషత్ ఏర్పాటు చేయాలని తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేందర్ శర్మ డిమాండ్ చేశారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ధార్మిక పరిషత్ ను ఏర్పాటు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సమకంగా ఉందని కానీ అధికారులు తమ పెత్తనం పోతుందని సరైన నివేదికలు పంపడం లేదన్నారు.గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అర్చక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి 70 కోట్ల నిధులు కేటాయించారని గుర్తు చేశారు.అలాగే పదహేండులో సేకరించిన 210 కోట్ల రూపాయల వడ్డీ 14 కోట్లు వస్తున్న అందులో ఏడు కోట్లు కూడా అర్చకుల సంక్షేమానికి ఖర్చు చేయడం లేదన్నారు.అర్చకుల పిల్లల వివాహాలకు,గృహ నిర్మాణాలకు అర్చక వెల్ఫేర్ బోర్డు నుంచి ఖర్చు చేయాల్సి ఉండగా అలా చేయడం లేదన్నారు.అర్చకులకు 5 లక్షల వరకు ఇన్సూరెన్స్ ప్రతి అర్చకుడికి కేటాయించాలని అన్నారు.అర్చకుల సమస్యలపై ముఖ్యమంత్రి మంత్రులు సమీక్ష చేసిన అధికారులు అర్చకులపై సవతి ప్రేమ చూపుతున్నారని అన్నారు.577 జీవో కింద 5666 మంది అర్చకులకు గ్రాంట్ ద్వారా వేతనాలు అమలు చేయాలన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించినట్లుగా గ్రామీణ ధూప దీప నైవేద్య అర్చకులకు 12 వేల రూపాయల వేతనం అమలు చేయడం లేదన్నారు.గ్రామీణ అర్చకులకు స్కీం అనే పదాన్ని వెంటనే తొలగించాలని అన్నారు.తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి తెలంగాణకు 1600 కోట్లు రావాల్సి ఉందని అది ఆంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి నిధులు వచ్చేలా చూస్తే అర్చకుల సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందన్నారు.ప్రభుత్వం వెంటనే అర్చకుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఆయన వెంట ఆస్థాన సిద్ధాంతి అవసరాల ప్రసాద్ శర్మ, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు వలివేటి వీరభద్ర శర్మ, సాగర్ శర్మ,సతీష్ తదితరులు ఉన్నారు.

# బొత్తలపాలెంలో జాతీయ క్షయ నివారణ కార్యక్రమం నిర్వహణ

**మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.. డా. నాగిని**




**పాలక వీడు, మార్చి 4)ప్రజా జ్యోతి ):**నిక్షయ శివిర్ 100 రోజుల కార్యక్రమం ను ( క్షయ వ్యాధి రహిత భారత దేశం కోసం)పాలకవీడు మండలం లో మంగళవారం బొత్తలపాలెం గ్రామపంచాయితీ వద్ద ప్రారంభించారు.ఈ కార్య క్రమం లో క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారు వారి కుటుంబ సభ్యులకు, దగ్గు, దగ్గితే రక్తం పడటం, రాత్రి పూట జ్వరం తో కూడిన చెమటలు పట్టడం, ఆయాసం,ఆకలి లేక పోవడం, బరువు తగ్గడం, నీరసం వంటి లక్షణాలు వున్న ప్రతి ఒక్కరూ క్యాంప్ లో పరీక్షలు చేయించుకోవాలి అని పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్,పి. నాగిని తెలిపారు. తెమడ పరీక్షలు,చేస్ట్ ఎక్స్- రే లు,రక్త పోటు,మధుమేహం పరీక్షలు నిర్వహించారు.05-03-2025 రోజు గుడు గుంట్లపాలెం ,06-03-2025 రోజు పాలకవీడు,07-03-2025 రోజు కల్మేట్ తండ,08-03-2025 రోజు మీగడం పాడు తండ లో క్యాంప్ వున్నదని తెలిపారు. లక్షణాలతో వున్న వారు పరీక్షలు చేయించుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సల్వాది శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్ దైద వెంకటేశ్వర్లు, ఎంఎల్ హెచ్ పి. జి. దివ్య, పి.రమ్య, డాక్టర్. టిబి కోఆర్డినేటర్ బి.ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ జి.ఎం. నరసయ్య, కె.మమత ఎస్ టి ఎస్, ఎం.కిరణ్ ఎస్ టి ఎస్, ఆర్.నాగేంద్రమ్మ ఏఎన్ఎం, పంచాయతీ కార్యదర్శి వి.బాబు, ఆశ వర్కర్లు పి.జ్యోతి, పి.లలిత, జి.సునీత, జి.మరియమ్మ, వి.నాగమణి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీల నిర్వహణపై సమీక్ష సమావేశం.





**మునగాల మార్చి 4 (ప్రజా జ్యోతి):-** మునగాల మండలంలోని కృష్ణా నగర్ గణపవరం మునగాల ఎందుకలా నర్సరీ నిర్వహణను మునగాల మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ సీఈవో శిరీష పరిశీలించారు. అన్ని గ్రామాలలో 100% నర్సరీ పనులను పూర్తి చేయాలని చెట్లు పెంచే బ్యాగులలో మట్టిని నింపి విత్తనాలు పెట్టి ఎండల వల్ల నర్సరీలో ఉన్న మొక్కలకు ఎలాంటి ఇబ్బంది పడకుండా నెట్ షెడ్యూలు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచనలు చేశారు. బరగతి గూడెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనిలో భాగంగా రోడ్డు నిర్మిస్తుండగా మస్టర్ ను పరిశీలించి పని జరిగే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలోని మండల ఆఫీసులో మండల వ్యాప్తంగా ఉన్న కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి గ్రామపంచాయతీలో వందమంది కూలీలతో పని చేయించాలని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల గురించి సూచనలు చేయాలని ఆమె ఫీల్డ్ అసిస్టెంట్లకు కార్యదర్శులకు తెలిపారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి రమేష్ దీన్ దయాల్ ఎంపీ ఓ శ్రీనివాస్ ఏ ఈ అనిల్ ఏపీవో శైలజ మరియు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల మరణంతో... అనాధలుగా మారిన పిల్లలు.... అండగా నిలిచిన బి ఎల్ ఆర్ ఫౌండేషన్



**మిర్యాలగూడ, మార్చి 04,( ప్రజాజ్యోతి ):** నాలుగు సంవత్సరాల క్రితం తల్లి చనిపోయింది... వారం క్రితం తండ్రి అకాల మరణం చెందాడు.. వారి ముగ్గురు పిల్లలు అనాధలుగా మారారు... విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) తనయుడు వారికి అండగా నిలిచాడు. తమ బిఎల్ఆర్ ఫౌండేషన్ ద్వారా వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సంఘటన మిర్యాలగూడ మండలంలోని పాములపాడు గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన దాసరి నాగయ్య ఇటీవల ఆకస్మికంగా మృతి చెందాడు. నాలుగు సంవత్సరాల క్రితమే ఆయన భార్య మృతి చెందింది. దీంతో వారి పిల్లలు త్రివేణి, చందన, విగ్నేష్ లు తల్లి తండ్రిని కోల్పోయి అనాధలుగా మారారు. గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిఎల్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బత్తుల సాయి ప్రసన్నకుమార్ రెడ్డి వారి ఇంటికి చేరుకుని 52 వేల నగదును ఆర్థిక సహాయం చేశారు. వారి చదువులకు ప్రభుత్వ గురుకుల పాఠశాలలో సీటు ఇచ్చేందుకు కృషి చేస్తానన్నారు. వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పాములపాడు కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## వరిలో అగ్గి తెగులు నివారణ చర్యలు పాటించాల ఏడిఏ ఎల్లయ్య



**మునగాల మార్చి 4 ప్రజా జ్యోతి):-** మునగాల గ్రామంలోని వరి పొలాలను కోదాడ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య, మండల వ్యవసాయ అధికారి బుంగ రాజుతో కలిసి పొలాలను పరిశీలించారు. వరి పొలంలో ప్రస్తుతం అగ్గి తెగులు, కంపునల్లి, సుడిదోమ గుర్తించడం జరిగిందని, దీనికి రైతులు తక్షణమే నివారణ చర్యలు పాటించాలని, లేనట్లయితే అధిక స్థాయిలో నష్టం వాటిల్లి దిగుబడి చాలా వరకు తగ్గే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య, భవాని, రేష్మ, నాగు మరియు రైతులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి



**వలిగొండ మార్చి 4 (ప్రజాజ్యోతి న్యూస్):** స్థానిక ఎన్నికల్లో యాదవ్ లకు 18 శాతం రిజర్వేషన్ కల్పించి జెడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యులకు రిజర్వేషన్ కల్పించాలని అఖిల భారత యాదవ మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు చుక్కల సత్యం యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్ లు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏడుమేకల అశోక్ యాదవ్ ను, ఉపాధ్యక్షులుగా మాకోలు శ్రీనివాసు యాదవ్ లను ఎన్నుకొని నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవులు అందరూ సంఘటితం కావాలని, తమ హక్కుల సాధన కోసం అలుపెరుగని పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుండు జంగయ్య యాదవ్, ముత్యాల వెంకటేష్ యాదవ్, ఉడుతల శంకర్ యాదవ్, శ్రీరామ్ సాయి యాదవ్, బట్టు శ్రీనివాస్ యాదవ్, ముద్దం మహిపాల్ యాదవ్ పాల్గొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ కళాశాల,పాఠశాలను ఆకస్మిక తనిఖీ

**- విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలి**
**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**





**చివ్వెంల మార్చి 04(ప్రజా జ్యోతి):** విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం ఐలాపురంలోని చివ్వేంల ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ కళాశాల,పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వంట గదిని సందర్శించి స్టాక్ రిజిస్టర్ ని పరిశీలించి మెను ప్రకారం విద్యార్థినిలకు భోజనం వడ్డించాలని సిబ్బంది కి సూచించారు. స్టాఫ్ హాజరు పట్టికని పరిశీలించి ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. ఇంటర్మీడియేట్ విద్యార్థినిలతో మాట్లాడుతూ బుధవారం నుండి జరగబోయే వార్షిక పరీక్షలలో భయపడకుండా బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాక్షించారు. మెను ప్రకారం భోజనం వడ్డీస్తున్నారా అని విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. పదవతరగతి పరీక్షలలో విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అలాగే ఉపాధ్యాయురాలు కూడా విద్యార్థుల కొరకు



ప్రత్యేక తరగతులు నిర్వహించాలని,అలాగే చదువులో వెనకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారిని ప్రోత్సహించి జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ దుర్గాభవాని,వైస్ ప్రిన్సిపాల్స్ షభానా,కావ్య,వార్డెన్ లలిత,ఉపాధ్యాయురాలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులతో అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**- ప్రజా భవన్ ముట్టడి కు బయలుదేరిన అంగన్వాడి టీచర్ల అరెస్టు**
**- సిఐటియు జిల్లా నాయకులు కందగట్ల అనంత ప్రకాష్**



**పాలక వీడు, మార్చి4(ప్రజా జ్యోతి ):** మంగళవారం అంగన్వాడి సమస్యలపై ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరినటువంటి అంగన్వాడీ టీచర్స్ ను అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్యని సిఐటియు జిల్లా నాయకులు కందగట్ల అనంత ప్రకాష్ పేర్కొన్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంగన్వాడీ టీచర్స్ వారి వేతనాలు పెరగాలని కూరగాయలు గ్యాస్ సంబంధించిన డబ్బులు ఇవ్వాలని పెద్ద ఎత్తున ఆందోళన చేసిన సందర్భంలో ప్రస్తుత శిశు సంక్షేమ మంత్రి సీతక్క హాజరై మీరు కోరుతున్నటువంటి న్యాయమైన కోరికలని మద్దతిచ్చారని ఆయన తెలిపారు ఆ డిమాండ్స్ పైనే ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తే అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ అక్రమంగా అరెస్టు చేయటం ఏంటని ఆయన ప్రశ్నించారు అక్రమ కేసులతో అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని స్వయంగా నక్సల్బరీ ఉద్యమంలో పాల్గొన్న సీతక్కకు తెలుసని పాలకవర్గం చేతిలో పావుగా మారి అంగన్వాడి సమస్యల పరిష్కారానికి మీరు పరిష్కారం ఇవ్వకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు అరెస్టులతో అక్రమ కేసులతో ఉద్యమాలను అణిచివేయాలని చూసిన కెసిఆర్ కు ఏ గతి పట్టిందో మీకు అర్థం చేసుకోవాలని ఉద్యమస్ఫూర్తిగా వచ్చిన సీతక్క ఆలోచించాలని లేనియెడల ఉద్యమాల ప్రభావం వాటి పర్యవసానం ఎలా ఉంటుందో సీతక్కకు తెలుసు అని ఆయన వివరించారు ఎప్పటికైనా అంగన్వాడి సమస్యలపై ప్రభుత్వం స్పందించి వారి వేతనాలు పెంచాలని టిఏడిఏ బకాయిలు ఇతరత్రా గ్యాస్ బిల్లులు కూరగాయ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు

# అంగన్వాడీ టీచర్స్ ముందస్తు అరెస్ట్ లు అక్రమం, అప్రజాస్వామికం

**- సి ఐ టి యు జిల్లా నాయకుడు తుమ్మల వీరారెడ్డి**

**మిర్యాలగూడ, మార్చి 04,( ప్రజాజ్యోతి ):-** రాష్ట్రంలో అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా అంగన్వాడీ టీచర్స్ ను యూనియన్ నాయకులను అరెస్టు చేయటం అక్రమం, అప్రజాస్వామికమని అన్నారు టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి. నియోజకవర్గం లోని వివిధ పోలీస్ స్టేషన్లలో మంగళవారం ఉదయం ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. మిర్యాలగూడ పట్టణంలో సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ (సిఐటీయు) యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొందు పార్వతిలను అరెస్టు చేసి మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినీ అంగన్వాడీ టీచర్స్ కు గత 10 నెలలుగా వేతనాలు ఇవ్వకుండా పనులు చేయిస్తున్నారని, దీంతో వారు ఇబ్బంది పడుతున్నారని, మినీ అంగన్వాడీ టీచర్స్ పదోన్నతులు కల్పించాలని, గతంలో సమ్మె విరమణ సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఆయా డిమాండ్లతో చలో హైదరాబాద్ నిర్మిస్తున్నారని తెలిపారు. న్యాయమైన కోర్కెలతో ఆందోళన చేపట్టగా అప్రజాస్వామికంగా అరెస్టు చేసినట్టు ఆరోపించారు. అరెస్టులతో తమ ఆందోళనలను అడ్డుకోలేరని వారన్నారు. మండల యూనియన్ నాయకులు ప్రమీలను టూ టౌన్ పోలీసు స్టేషన్లో, వేములపల్లి పోలీస్ స్టేషన్లో నలుగురిని, వాడపల్లి పోలీస్ స్టేషన్లో 9మందిని, మాడ్గులపల్లి స్టేషన్లో ముగ్గురిని అరెస్టు చేసి ఉంచారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తు పై విడుదల చేశారు.





# ప్రజా సమస్యల పరిష్కారం కై సిపిఎం పోరుబాట



**చిట్యాల మార్చి 04(ప్రజాజ్యోతి ప్రతినిధి)** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేటి నుంచి సిపిఎం పోరు బాట చేపట్టినట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తెలిపారు. చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక కా, మేకల లింగయ్య స్మారక భవనంలో మంగళవారం నాడు జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై నేటి నుంచి గ్రామ, గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి, సమస్యల పరిష్కారం కోసం ఆందోళన, పోరాటా కార్యక్రమాలు రూపొందించనున్నట్లు తెలిపారు.వేసవి కాలంలో భూగర్భ జలాలు అడుగంటి ఎండిపోతున్న వరి పొలాలు, మంచి నీటి సరఫరా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇళ్ల స్థలాలు వంటి తదితర సమస్యల పై సర్వే చేపట్టినట్లు చెప్పారు. సిపియం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, పార్టీ సీనియర్ నాయకులు పామును గుళ్ళ అచ్చాలు, పార్టీ మండల నాయకులు కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి,లడే రాములు,నెలికంటి నర్సింహా, ఐతరాజు యాదయ్య, పంది నరేష్, కోనేటి రాములు, కందగట్ల గణేష్,నకిరేకంటి రాములు, లింగస్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో పోరాటాలను ఆపలేరూ అంగన్వాడి టీచర్ల అరెస్ట్

## - సంఘీభావం తెలిపిన సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకుబ్



**గరిడేపల్లి,మార్చి 04(ప్రజా జ్యోతి):** అంగన్వాడి టీచర్ల సమస్యల పరిష్కారం కొరకు ప్రగతి భవన్ కు వెళుతున్నటువంటి అంగన్వాడి టీచర్ లను ముందస్తుగా అరెస్ట్ చేయడం సిగ్గుమాలిన చర్య అని సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకోబ్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్ ముట్టడికి వెళ్తున్న అంగన్వాడీ టీచర్ల,ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన సందర్భంగా వారికి సంఘీభావం తెలిపి అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల అక్రమ అరెస్టులతో వారిని ఆపినంత మాత్రాన ఉద్యమాలు ఆగవని అంగన్వాడీ సమస్యలు పరిష్కరించే అంత వరకై తమ పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురం సరిత,పెండెం లక్ష్మి,మాతంగి వీరమ్మ,ధనలక్ష్మి,మంగమ్మ, సైదమ్మ తది తరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి





**మల్లేపల్లి ,మార్చి 4, (ప్రజాజ్యోతి):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల(బాలికల) పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా సందర్శించారు. ఇట్టి సందర్శనలో బాగంగా పాఠశాల వంటగది పరిశీలించి తగు సూచనలు జారి చేశారు,విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొని వారి యొక్క విద్యానైపుణ్యాలు పరిశీలించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయంలో పెట్రొలింగ్ నిర్వహించే విధంగా పోలిస్ వారికి తెలియపరచుటకు ఆదేశాలు జారి చేసినారు. ఇట్టి సందర్శన సమయంలో ఎంపీడీవో జె.బాలరాజ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ స్పెషల్ వంటకం హలీం

**కోదాడ లో షాహి హైదరాబాద్ అలీమ్ ప్రారంభం**

**ఉపవాస దీక్షకులకు బలవర్ధకమైన ఆహారం హలీం**

**హలీం సెంటర్ ను ప్రారంభించిన సన ఇనిస్ట్యూట్ డైరెక్టర్ నౌమన్**




**కోదాడ టౌన్ ,మార్చి 4 (ప్రజా జ్యోతి):** రంజాన్ మాసంలో ఉపవాస దీక్షకులకు బలవర్ధకమైన ఆహారం హలీం అని కోదాడ సన ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ నౌమన్ అన్నారు మంగళవారం కోదాడ పట్టణంలో ప్రమీల టవర్ ఎదురుగా అత్యంత సౌకర్యవంతంగా ఏర్పాటు చేసిన షాహి హైదరాబాద్ అలీమ్ సెంటర్ ను ప్రారంభించి మాట్లాడారు. ఒకప్పుడు హైదరాబాద్ వంటి నగరాల్లో మాత్రమే హలీం, హరీస్ లు అందుబాటులో ఉండేవని అటువంటి వాటిని కోదాడ ప్రాంత ప్రజలకు కూడా అందుబాటులోకి తేవాలని హైదరాబాద్ నుండి ప్రత్యేక వంట మాస్టర్ ల ద్వారా హలీం కేంద్రాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు నాణ్యతతో కూడిన హలీం అందించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఇమ్రాన్ అజ్జు వంట మాస్టర్ ఆరిఫ్ తదితరులు ఉన్నారు.

# తలకు బలమైన గాయంతో వ్యక్తి మృతి

**చిట్యాల మార్చి 04(ప్రజాజ్యోతి ప్రతినిధి)** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో మాదరబోయిన ముత్యాలు(54) తలకు బలమైన గాయం కావడంతో మరణించడం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం మృతుడు కూలి పని చేసేవాడు ఆరోగ్యం బాగోలేక గత రెండు రోజులుగా ఇంటి వద్దనే ఉంటున్నాడు ఇంటి పక్కన ఉన్న శ్రీశైలము మృతుని భార్యకు ఫోన్ చేసి మి భర్తకు తలకు బలమైన గాయం కావడంతో ఇంట్లో చనిపోయి ఉన్నాడని చెప్పగా మృతుని భార్య ఇంటికి వచ్చి చూడగా భర్త తలకు బలమైన గాయం ఉండడంతో తన భర్త ఆరోగ్యం బాగా ఉండకపోవడంతో కళ్ళు తిరిగి కిందపడి చనిపోయి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. మృతుడి భార్య మాదరబోయిన లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎన్ ధర్మ తెలిపారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




**చిట్యాల మార్చి 04(ప్రజాజ్యోతి ప్రతినిధి)** చిట్యాల మండలము గుండ్రంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా ప్రజాప్రతినిధులుగా ఆయా పాత్రలో అభినయించారు. విద్యాశాఖ మంత్రిగా ఏ సంజన,కలెక్టర్ బి శ్రావణి,డీఈవో కే శిరీష, ప్రధానోపాధ్యాయులుగా బి అక్షిత, విద్యార్థులు ఆయా పాత్రలో చక్కని అభినయం చూపించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరెడ్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు అధికారులుగా అభినయించిన తీరు చూసి అభినందించారు భవిష్యత్తులో విద్యార్థులు కూడా మంచి స్థానాల్లో ఉండాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం. శ్రీనివాసులు, పి వెంకట్రావు, అబ్సల్ షరీఫ్, వి. పద్మ,జి రామ్ రెడ్డి, ఎస్ వెంకటరమణ, పి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి బ్రహ్మోత్సవాలకు మంత్రుల రాకతో పకడ్బందీ ఏర్పాట్లు

## - జిల్లా యంత్రాంగానికి సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**యాదాద్రి భువనగిరి జిల్లా వ04(ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఈనెల 3వ నుండి 11 తేదీ వరకు జరిగే యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవా లకు వివిధ శాఖల మంత్రులు విచ్చేస్తున్న సందర్భంగా అధికారులంతా అప్రమ త్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగి రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు.మంగళవారం రోజు మినీ మీటింగ్ హాలులో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రుల రాక సందర్భంగా జిల్లా కలెక్టర్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , యాదగిరిగుట్ట ఆలయ ఈ. ఓ భాస్కర్ రావు , అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్ , రెవెన్యూ శాఖ , దేవాదయ శాఖ , ఆర్టీసీ , మున్సిపల్ కమిషనర్ , ట్రాన్స్ పోర్ట్ , ఎలక్ట్రిసిటీ , ఫైర్ , పంచాయితీ , ఎక్సైజ్ , వైద్య శాఖ , మిషన్ భగీరథ , ట్రాన్స్ కో , ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయా లన్నారు. భద్రత ఏర్పాట్లు , శాంతి భద్రతలు , పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను , అగ్నిమాపక పరికరాలను , సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను , సిపిఆర్ బృందాలను ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని వైద్య , ఆరోగ్య శాఖ అధికారులను , శానిటేషన్ పనుల కోసం పం చాయితీ శాఖ , ఈ ఏర్పాట్లన్నీ ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీఓ కృష్ణ రెడ్డి , యాదగిరిగుట్ట ఏసిపి రమేష్ , ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.